క్లుప్తంగా

వస్తువులు సృష్టించిన వారికే హక్కులు...



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కేశవరావు

శృంగవరపుకోట: మనిషి తన తెలివితేటల ద్వారా సృష్టించిన వస్తువులపై అన్ని హక్కులు దాని సృష్టికర్తకే ఉంటాయని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కేశవరావు అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో కళాశాలలో ప్రపంచ మేథో హక్కుల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కేశవరావు మాట్లాడుతూ, మేథోసంపత్తి అనేది మనిషి తెలివితేటలకు సంబంధించిన ఆస్తిగా భావిస్తారన్నారు. కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ జి.ఈరన్న మాట్లాడుతూ.. మేథోసంపత్తి అనేది కంటికి కనిపించని ఆస్తి అని తెలిపారు. మనుషులు తన తెలివితేటలతో సృష్టించే ఆవిష్కరణలు, సాహిత్యం, కళాత్మకత, డిజైన్లు, వస్తువులు, చిహ్నాలు, పేర్లు వంటివి ఈ కోవలోకే వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.వాసుదేవరావు, లెక్చరర్లు డాక్టర్.వి.సుధీర్, షేక్ వలీఖాన్, డి.హైమావతి, జి.సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



పాలవలసలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

గుర్ల: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా ప్రజలందరూ సహకరించాలని ఎస్సై భాస్కరరావు కోరారు. ఈ మేరకు మండలంలోని పాలవలస, కొండగండ్రేడు, తెట్టంగి, గూడెం గ్రామాల్లో కేంద్ర పోలీసు బలగాలు, సివిల్ పోలీసులతో శుక్రవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకూడదని సూచించారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

మెరకముడిదాం: మండలంలోని సోమలింగాపురం జంక్షన్ వద్ద బుధరాయవలస ఎస్సై బి.లోకేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. వాహనదారులు ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణిస్తున్నారు.. వాహనాల్లో ఉన్న సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వాహనాల నంబర్లు, ప్రయాణికుల వివరాలు నమోదు చేసుకుంటున్నారు.

నేడు ఉదయం తాగునీటి సరఫరాకు అంతరాయం

గజపతినగరం: స్థానిక గ్రామ పంచాయతీలోని బూర్లి వీధి, సిమెంట్ రోడ్డు, కోనేటి గట్టు, జయంతి కాలనీ, కుమ్మరవీధి, పొట్నూవారి వీధులకు శనివారం ఉదయం తాగునీటి సరఫరాలో అంతరాయం కలగనుందని పంచాయతీ కార్యదర్శి రమణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తాగునీటి పథకానికి సంబంధించిన మోటారు పాడవడంతోమరమ్మతులు చేయిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రానికి మోటారును బిగించి తాగునీటిని యథావిధిగా సరఫరా చేస్తామని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

రక్తదాతలే ప్రాణదాతలు..



రక్తదానం చేస్తున్న దాతలు

విజయనగరం ఫోర్ట్: రక్తదాతలే నిజమైన ప్రాణదాతలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ టీవీ గిరిబాబు అన్నారు. స్థానిక బీసీ కాలనీలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవిలో రక్తకొరతను తీర్చడానికి రక్తదాన శిబిరం నిర్వహించామని చెప్పారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ మార్టిన్, రెడ్‌క్రాస్ ప్రతినిధి ఎం. రాము, పి. శ్రీధర్, భాస్కరరావు పాల్గొన్నారు.

పైడితల్లికి గాజులతో అలంకరణ



గాజుల అలంకరణలో పైడితల్లి అమ్మవారు

విజయనగరం టౌన్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారిని శుక్రవారం గాజులతో అలంకరించారు. ఆలయ ఈఓ డీవీవీ ప్రసాదరావు ఆధ్వర్యంలో అమ్మవారికి వేకువజాము నుంచే ప్రత్యేక పూజాధికాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదానానికి సంబంధించి విరాళాలు అందించే దాతలు ఆలయానికి సంబంధించిన కెనరా బ్యాంక్ అకౌంట్ 35812200022986కు డిపాజిట్ చేసి, ఆ వివరాలు 94910 00710 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

అన్ని వర్గాలకూ న్యాయం చేశాం



గొట్లాంలో ప్రచారం నిర్వహిస్తున్న గజపతినగరం ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

- వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు
- గజపతినగరం నియోజకవర్గంలో రూ.1,800 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



అభిమానులు,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకూ న్యాయం జరిగిందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ పి.సూర్యనారాయణమూర్తిరాజు (సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని గొట్లాం, ఒంపల్లి, వేంద్రాం గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లో ప్రచార ర్యాలీ అనంతరం నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే అప్పలనరసయ్య మాట్లాడుతూ ప్రజాసంక్షేమం,అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ సీఎం జగన్ పాలన సాగించారని చెప్పారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి ఎన్నికలకు వెళుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని చెప్పారు. ఎంతమంది కలిసి కూటమిగా ఏర్పడినా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని ఆపలేరని అన్నారు. కూటమికి ప్రజల్లో మద్దతు లేదని చెప్పారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సీట్ల కేటాయింపుల్లో కూటమి సామాజిక న్యాయం పాటించలేదని ఆరోపించారు. సీఎం జగన్ మాత్రం అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకతీతంగా పథకాలు అందజేయడంతో పాటు నామినేటెడ్ పదవుల్లో, తాజాగా ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల కేటాయింపుల్లో సామాజిక న్యాయం పాటించారని తెలిపారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ఎమ్మెల్యే అప్పలనరసయ్య పుట్టినరోజు వేడుకలును గొట్లాం గ్రామంలో అభిమానులు, కార్యకర్తలు శుక్రవారం నిర్వహించారు. గ్రామస్తుల మధ్య ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

• ఇంత సంక్షేమం, అభివృద్ధి ఎప్పుడైనా చూశారా..?

నియోజకవర్గంలో ఈ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగినంత సంక్షేమం, అభివృద్ధి గతంలో ఎప్పుడైనా చూశారా అని ప్రజలను ఎమ్మెల్యే అప్పలనరసయ్య అడిగారు. దాదాపు రూ.1,800 కోట్లను నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి, అభివృద్ధి పనులకు ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. మన బడి నాడు–నేడులో భాగంగా ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దామని, పేదింటి పిల్లలు కూడా ఇంగ్లిష్ మీడియంలో చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్యను సీఎం జగన్ ప్రవేశపెట్టారని తెలిపారు. నియోజకవర్గ కేంద్రం గజపతినగరంలోని 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి, రూ.17 కోట్లతో భవనాలు నిర్మిస్తున్నామని, దాదా పు పనులు పూర్తయ్యాయని వివరించారు.గజపతినగరంలో ఏన్నో ఏళ్ల కలగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశామని, పత్రు వాడ వద్ద చంపావతి నదిపై వంతెన నిర్మాణం, గజపతినగరంలో బైపాస్ రోడ్డు నిర్మాణం వంటి దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించామని వివరించారు. దత్తిరాజేరు మండలం పరిధిలో కేంద్రియ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ఇటీవల శంకుస్థాపన చేశామని, ఇది పూర్తయితే నియోజకవర్గానికి దేశ ముఖచిత్రంలో ప్రత్యేక స్థానం దక్కుతుందన్నారు. చాలా గ్రామాలకు కొత్తగా తారురోడ్లు నిర్మించామని, పాడైన రోడ్లను పునరుద్ధరించామని, గ్రామాల్లో సీసీరోడ్లు, కాలువలు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ సెంటర్ల భవనాలను నిర్మించామని, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. మే13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, విజయనగరం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.వి.ప్రభూజీరాజు,ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైస్ ఎంపీపీ మీసాల సరోజిని, జిల్లా నాయకుడు మీసాల తులసీరాం, గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, జేసీఎస్ నియోజకవర్గ కన్వినర్ ఈదుబిల్లి కృష్ణ, యువనాయకుడు బొత్స సాయిగురునాయుడు, గొట్లాం,వేంద్రాం,ఒంపల్లి సర్పంచ్‌లు ఎం.ఆదిలక్ష్మి, కర్రోతు శ్రీనివాసరావు, లండా నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయం



జామిలో విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మికి స్వాగతం పలుకుతున్న నాయకులు, ప్రజలు



ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే కడుబండి

- ఉత్తరాంధ్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం
- ఎన్నికల ప్రచారంలో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి

జామి: రైతును రాజును చేయడం, పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని విశాఖపట్నం వైఎ స్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి అన్నా రు. మండల కేంద్రం జామిలో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామం లోని ఎల్లారమ్మ తల్లిని బొత్స ఝాన్సీలక్ష్మి, కడుబండి దర్శించుకున్నారు.అనంతరం ప్రచార ర్యాలీ నిర్వహించారు. ప్రచారంలో ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. పిల్లలకు మనం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి చదువే అన్నది సీఎం జగన్ విశ్వాసమని అన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదని జగనన్న అమ్మ ఒడి, విద్యాకానుక, గోరుముద్ద, వసతి దీవెన, విద్యాదీవెన తదితర పథకాలు అమలు చేశారన్నారు. పేదవాడికి ఉచితంగా విద్య, వైద్యం అందిస్తే చాలా వరకు వారిపై ఆర్థిక భారం తగ్గుతుందని భావించి ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం చేయించుకునేందుకు గతంలో రూ.5 లక్షలు ఉన్న వ్యయపరిమితిని రూ.25 లక్షలకు పెంచడం, మెడికల్ కళాశాలల ఏర్పాటు, నాడు–నేడులో భాగంగా పాఠశాలల అభివృద్ధి వంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. వలంటీర్,సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చారని చెప్పారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్య మని, అందుకే విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధానిగా చేయడానికి సీఎం కంకణం కట్టుకున్నారని అన్నారు.

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు ఇటీవల ఎస్.కోట వచ్చినపుడు ఎస్.కోటను విశాఖలో కలుపుతానని మళ్లీ మోసపూరిత మాటలు చెప్పారని, అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదని ఝాన్సీలక్ష్మి ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్.కోట నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. టూరిజం, పారిశ్రామిక పరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మే13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా తనని, ఎమ్మెల్యేగా కడుబండి శ్రీనివాసరావును గెలిపించాలని ప్రజలను కోరారు.

పాలనలో సంస్కరణలు

ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ సీఎం జగన్ తన ఐదేళ్ల పాలనలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ప్రజలకు వైద్యసేవలు గ్రామాల్లోనే అందుతున్నాయని చెప్పారు. సీఎం జగన్ ఆదేశాలతో నియోజకవర్గంలో ప్రతీ గడపకూ వెళ్లి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని, వారి సమస్యలు తీర్చేందుకు అధిక ప్రాధాన్యత ఇచ్చానని తెలిపారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. వైఎస్సార్‌సీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కోల గురువులు, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, పార్టీ మండల కన్వినర్ గొర్లె రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, జామి సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఉప సర్పంచ్ అల్లు పద్మ, నాయకులు వాక అప్పారావు, నెక్కల రమణ, ఆంద్ర గోపాలకృష్ణ, కొత్తల కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని గుషిణి గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచే అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు జమ్ము అప్పలనాయుడు, సత్తిబాబు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గజలక్ష్మికి పంచామృతాభిషేకాలు



అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు

విజయనగరం రూరల్: దుప్పాడ గంగానగర్‌లోని శ్రీ క్షేత్రమ్‌లో కొలువైన అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరుని దేవాలయంలో గజలక్ష్మి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, శ్రీనివాస్ రమేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి స్నపనం, పంచామృతాభిషేకాలు, అర్చనలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శిగా కొసర

విజయనగరం: వైఎస్సార్‌సీపీలో చేపట్టిన సంస్థాగత నియామకాల్లో భాగంగా వివిధ రాష్ట్ర కమిటీల్లో జిల్లాకు చెందిన నాయకులకు స్థానం దక్కింది. ఈ మేరకు ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నియామక జాబితాను విడుదల చేసింది. ఈక్రమంలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా విజయనగరానికి చెందిన కొసర నారాయణరావు నియమితులయ్యారు.

వైఎస్సార్‌సీపీతోనే నా ప్రయాణం




మాజీ సర్పంచ్ రెడ్డి సూరినాయుడికి పార్టీ కండువా వేస్తున్న నాయకులు

గుర్ల: వైఎస్సార్‌సీపీతోనే తన ప్రయాణమని ఆనందపురం మాజీ సర్పంచ్ రెడ్డి సూరినాయుడు అన్నారు. టీడీపీ నాయకులు తనను మభ్యపరిచి టీడీపీ కండువా కప్పి పార్టీలో చేరినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ మేరకు గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని జెడ్పీటీసీ సభ్యుడు శీర అప్పలనాయుడుతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సూరినాయుడు మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావం నుంచి వైఎస్సార్‌సీపీలోనే ఉన్నానని.. జీవితాంతం పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మీసాల చిన్నప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



గంట్యాడ: రాజీనామా పత్రాలు చూపిస్తున్న బుడతానపల్లి సచివాలయ పరిధి వలంటీర్లు



గజపతినగరం: పంచాయతీ ఈఓ జనార్దనరావుకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న పురిటిపెంట వలంటీర్లు



చీపురుపల్లిరూరల్(గరివిడి): సచివాలయ కార్యదర్శికి రాజీనామా పత్రాలను అందజేస్తున్న తోండ్రంగి వలంటీర్లు

గజపతినగరం/చీపురుపల్లిరూరల్(గరివిడి)/గంట్యాడ: గజపతినగరం మండలంలోని పురిటిపెంట సచివాలయం–1 పరిధిలో 23 మంది గ్రామ వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను పురిటిపెంట ఈఓ జనా ర్దన రావుకు అందజేశారు. గరివిడి మండలంలోని తోండ్రంగి సచివాలయం పరిధిలో 11 మంది తమ రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శి గొర్లె రఘుకు అందజేశారు. అలాగే గంట్యాడ మండలంలోని బుడతానపల్లి సచివాల యం పరిధిలోని 20 మంది రాజీనామా చేశారు. ఈసందర్భంగా రాజీనామా చేసిన వారిలో పలువురు మాట్లాడుతూ తమకు ప్రజాసేవ చేసే అవకాశం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చారన్నారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న వలంటీర్ వ్యవస్థపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు దుష్ప్రచారం చేయడమే కాకుండా తన అనుచరులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి తమను సేవలకు దూరం చేశారని అన్నారు. తమకు సమాజంలో గుర్తింపునిచ్చిన జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు.

అండగా ఉన్నవారికే మద్దతివ్వండి...

ఎన్నికల సమయంలో ఎంతోమంది వస్తుంటారు.. పోతుంటారు.. లేనిపోని హామీలిచ్చి కనుమరుగవుతుంటారు.. కాని కష్ట సుఖాల్లో అండగా ఉన్న వారికే మద్దతివ్వండి.. సంక్షేమం, అభివృద్ధి పనులు చేపట్టిన వారినే గుర్తించండి.. సరైన వ్యక్తులను అసెంబ్లీకి పంపిస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందంటూ పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. వైఎస్సార్‌సీపీ చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స సత్యనారాయణ, బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు, విజయనగరం, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స ఝాన్సీకి మద్దతుగా గ్రామాల్లో నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలన సాగించారని, అటువంటి వ్యక్తికి ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ప్రతిపక్ష నాయకులు అమలు కాని హామీలు గుప్పిస్తున్నారని, వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కొత్తవలస మండలంలోని కొత్తసుంకరపాలెం గ్రామంలో విశాఖపట్నం ఎంపీ అభ్యర్థిబొత్స ఝాన్సీలక్ష్మి శుక్రవారం రాత్రి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో పలువురు పెద్దలను కలిసి మద్దతు కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తవలస: కొత్తసుంకరపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి



మెరకముడిదాం: పెదమంత్రిపేటలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ కుమారుడు డాక్టర్ సందీప్‌బాబు



చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ శిరీష, తదితరులు



చీపురుపల్లి రూరల్: గరివిడి మండలం దేవాడలో ప్రచారం చేస్తున్ననాయకులు మీసాల విశ్వేశ్వరరావు, కొణిశ కృష్ణంనాయుడు, తదితరులు



గుర్ల: పున్నపురెడ్డిపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, వరదా ఈశ్వరరావు, తదితరులు



కొత్తవలస: దేవాడలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, నాయకులు



లక్కవరపుకోట: కోనమసివానిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తుర్పాటి వరలక్ష్మి



దత్తిరాజేరు: చుక్కపేటలో ఉపాధిపనుల వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుమారుడు బొత్స గురునాయుడు



వేపాడ: వేపాడలో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు తదితరులు



శృంగవరపుకోట: తలారిలో ప్రచారం చేస్తున్న జీసీసీ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి



శృంగవరపుకోట: ఎస్.కోటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కుమార్, తదితరులు